నేటి దినపత్రిక
17 వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,11 జూన్ 2024

కేంద్ర మంత్రులను కలిసిన ఎమ్మెల్యే నాయకర్

నర్సాపురం,మేజర్న్యూస్ : కేంద్ర మంత్రులుగా పదవిబాధ్యతలు చేపట్టిన నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడులను, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడును నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మర్యాదపూర్వకంగా కలిశారు.
సోమవారం ఢిల్లీలో కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో నాయకర్ సోదరుడు బొమ్మిడి సునీల్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస వర్మకు ఉక్కుభారీ పరిశ్రమల శాఖ కేటాయింపు

న్యూఢిల్లీ/భీమవరం,మేజర్న్యూస్: కేంద్ర మంత్రిగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేసిన నర్సాపురం పార్లమెంటు సభ్యులు భూపతి రాజు శ్రీనివాస్ వర్మకు మంగళవారం కేంద్ర ప్రభుత్వం శాఖ కేటాయించింది. ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలోని ప్రభుత్వం శ్రీనివాస వర్మకుఉక్కుభారీపరిశ్రమలశాఖ సహాయమంత్రి బాధ్యత లు కేటాయించింది. కాగా శ్రీనివాస్ వర్మ సారధ్యంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ సమస్యపరిష్కారం కాగలదని పలువురు భావిస్తున్నారు.

మెగాస్టార్ చిరంజీవిని కలిసిన ఎమ్మెల్యే నాయకర్

నరసాపురం,మేజర్న్యూస్ : కళామ్మ తల్లి ముద్దుబిడ్డ, పద్మ విభూషణ్ డా.మెగాస్టార్ చిరంజీవిని హైదరా బాద్లోని వారి నివాసంలో నర్సాపు రం ఎమ్మెల్యేగాఎన్నికైన బొమ్మిడి నాయకర్ మర్యాద పూర్వకంగా కలిసిఆశీస్సులుతీసుకున్నారు. ఈర్య క్రమంలోఎమ్మెల్యేసోదరుడు బొమ్మిడి సునీల్నాయకర్ పాల్గొన్నారు.

చిన్న వెంకన్న సన్నిధిలో బొబ్బిలి ఎమ్మెల్యే కృష్ణ రంగారావు

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రధాన దేవాలయాల్లో ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న వెంకన్న ఆలయానికి సోమవారం ఉదయం బొబ్బిలి ఎమ్మెల్యే రావు వెంకట శ్వేత చలపతి కుమార్ కృష్ణ రంగారావు ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా స్వామివారిని పద్మావతి ఆండాళ్ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించి స్వామివారి శేష వస్త్రాలను సమర్పించారు. ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు శ్రీవారి జ్ఞాపికను అందించారు.

జనసేన అధినేతతో ఎమ్మెల్యే బొలిశెట్టి భేటీ

మంగళగిరి/ తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్: మంగళగిరి జనసేన పార్టీ ఆఫీస్ లో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్తో జనసేనపార్టీ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా పోలింగ్ జరిగిన తీరును, నియోజకవర్గంలోని ముఖ్యసమస్యలను ఎమ్మెల్యే వివరించినట్లు సమాచారం.

నేడు వట్లూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో సరఫరా నిలిపివేత

ఏలూరు, మేజర్ న్యూస్: ఏలూరు జిల్లా , ఏలూరు మండలం , డి3 – ఏలూరు సెక్షన్ పరిధి లో ఉన్న 33/11కేవీ వట్లూరు సబ్ స్టేషన్ పరిధి లో ఉన్న 11కేవీ సిద్దార్ధ ఫీడర్ , రిలయన్స్ ఫీడర్స్ చెట్లు కొట్టుటకు .11.వ తేది మంగళవారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 11.00 గంటల వరకు చేపట్టడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఆపరేషన్) జె.పి.బి నటరాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున వట్లూరు సబ్ స్టేషన్ పరిధిలో గల హౌసింగ్ బోర్డుకాలనీ,చలసాని గార్డెన్స్, క్రాంతి కళ్యాణ మండపం ఏరియా, రెడ్డిఇంజినీరింగ్కాలేజీ,పాలిటెక్నిక్ కాలేజీ,ఆర్టీసీకాలనీ, సౌభాగ్యలక్ష్మినగర్,విద్యుత్కాలనీ, నాయుడుహోటల్ ఏరియాలకు ఈనెల 11వ తేదీ మంగళవారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 11.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. వినియోగదారులు గమనించి సహకరిం చవలసినదిగా నటరాజన్ కోరారు.

త్వరలో అధికారుల బదిలీలు?

ఏలూరు,సూర్యబ్యూరో: రాష్ట్రంలో ప్రభుత్వం మారినందువల్ల రాష్ట్రస్థాయిలోనూ,జిల్లాస్థాయిలోనూజిల్లాఅధికారులబదిలీలు ఉంటా యనే ప్రచారంసాగుతోంది. చీఫ్ సెక్రటరీ నియామకం పూర్తయి నందువల్ల, నూతన డీజీపీ నియామకం అనంతరం, వివిధ శాఖల సెక్రటరీలు నియామకం పూర్తయ్యాక జిల్లాల స్థాయిలో కూడా పలువురు అధికారులు మారబోతున్నట్టు తెలుస్తోంది. ఈనెల12వతేదీన ముఖ్య మంత్రిగా నారాచంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారంచేసిన అనంత రం జిల్లాలగురించి కూడా చర్చించనున్నట్టు సమాచారం. ఈనెల 11వ తేదీ మంగళవారం ఎమ్మెల్యేలు,ఎంపీల తో సమావేశం అవుతున్నారు. వారి అభిప్రాయాలను స్వీకరిస్తారని తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో త్వరలో జిల్లా స్థాయి అధికారుల బదిలీలు. మిగిలిన ఉద్యోగులకు జూన్ చివరి వారం లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్టు సోషల్ మీడియాలో కూడా వార్తలు వస్తున్నాయి.

ఈ నెలాఖరుతో దరఖాస్తులు ముగించి .జూలై మొదటి వారంలో జీరో సర్వీస్ బదిలీలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వంలో నియమించబడ్డ సచివాలయ ఉద్యోగులను వారు దరఖాస్తు చేయకపోయినా పూర్తి స్థాయిలో బదిలీ చేయాలని ప్రభుత్వ ఆలోచనగా ఉన్నట్టు తెలుస్తోంది. క్రొత్తగా ఏర్పడిన ప్రభుత్వం తనను ఆదరించిన ఉద్యోగులకు మంచి చేసేందుకు మొదటి అడుగు వేసింది. ప్రమాణస్వీకారం చేసినతరువాత జిల్లా స్థాయి ఉన్నతాధికారుల బదిలీలతోపాటుప్రభుత్వంలోభాగస్వాములైన చిట్టచివరి ఉద్యోగులయినా అటెండర్ల వరకు అందరిని ఒకే విధానంతో బదిలీలకు రంగం సిద్ధం చేసినట్లు తాజా సమాచారం. కాగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో అధికారులు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. ప.గో.జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎన్నికలకుకొద్దినెలలక్రితం నియమితుల య్యారు. ఇక ఏలూరు జిల్లాలో అధికారులు సమర్థవంతంగా, వివక్ష తకుతావు లేకుండా ప్రభుత్వ నిబంధనలు, జీవోలకు అనుగుణంగా పాలన కొనసాగించి అన్ని పార్టీల అభిమానాన్ని చూరగొన్నారు. ఎన్నికల నిర్వహణలో కూడా అందరి అభిమానాలు చూర గొన్నారు. ఈ పరిస్థితు లలో బదిలీలు ఏ స్థాయిలో ఉంటాయో వేచి చూడాల్సిందే.

గోదావరిలో స్నానానికి దిగి ఇద్దరి మృతి

– తల్లి,కొడుకు మృత దేహాలను కనుగొన్న గజ ఈతగాళ్ళు

వేలేరుపాడు,మేజర్ న్యూస్ : గోదావరి నదిలోకి స్నానానికి దిగిన ఇద్దరు గల్లంతై ప్రాణాలు కోల్పోయిన సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. దీంతోగోదావరినది ఒడ్డున అరుపులు, ఆర్తనాదాలతో విషాద ఛాయలు అలుముకున్నాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం,భద్రాద్రికొత్త గూడెం జిల్లా అశ్వారావు పేట మండలం చిన్నం శెట్టి బజారుకుచెందినఅల్లంశెట్టి నాగమణి(45) ,ఈమె కుమారుడు తేజ శ్రీనివాసులు(22) గోదావరిలో స్నానాకి దిగి శవాలై గజ ఈతగాళ్లకు లభ్యమయ్యారు. దైవదర్శనం నిమిత్తం మండలంలోనికట్కూర గ్రామంలోగలశివాలయంగుడిని సందర్శించ దానికి వెళ్లారు. గుడికి దగ్గరలో ఉన్న గోదావరి నదిలో స్నానాలు ఆచరించిన అనంతరం దైవదర్శనం చేసుకుందామని మృతురాలి భర్త నాగేశ్వరరావుతో పాటు మరికొంత మంది కుటుంబ సభ్యులు నదిలో స్నానాలు చేస్తున్న సమయంలో ప్రమాద వశాత్తూ తేజ శ్రీనివాసులు నదీ ప్రవాహంలో మునిగి పోతుండగా తల్లి నాగమణి కుమారుడిని కాపాడేందుకు సిద్ధమై ఆమె కూడా గల్లంతైంది. ఈ క్రమంలో మిగతా వారు ఒడ్డుకు చేరికేకలు వేయడంతో చుట్టుపక్కల ఉన్నవారు అప్రమత్తమై గజఈతగాళ్లను గోదావరిలో జరిగిన సంఘటన ప్రదేశానికి పంపించి గల్లంతైన వారికోసం వెతుకులాట సాగించారు. సుమారు అయిదు గంటల పైగా నదిలో గల్లంతైన వారి కోసం వెతుకులాట కొనసాగగా ముందుగా నాగమణి శవం లభ్యం కాగా మరి కొద్ది సేపటి తేజ శ్రీనివాసులు మృతదేహం లభించింది. సంఘటనస్థలికి రెవిన్యూ, ఎంపిడిఓ శ్రీహరి,యస్ఐయు. లక్ష్మి నారాయణ చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మృతులను పోస్టు మార్టం నిమిత్తం తరలించి కేసు దర్యాప్తు ప్రాంభించారు.

దళితులకు రద్దయిన 27 సంక్షేమ పథకాలు కొనసాగిస్తాం

– ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ పునరుద్ధరణ
– అభినందన సభలో ఎమ్మెల్యే పితాని

పోడూరు/పెనుమంట్ర,మేజర్న్యూస్ : గత ప్రభుత్వంలో దళితులకు రద్దు చేసిన27సంక్షేమపథకాలను కొనసాగిస్తా మని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పునరుద్ధరణ చేపడతామని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. సోమవారంపోడూరుమండలం కొమ్ము చిక్కాలలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆచంట నియోజకవర్గం ఎస్సీ సెల్ విభాగం అభినందన సభ నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గం టిడిపి ఎస్సి సెల్ అధ్యక్షులు బీరా నరసింహ మూర్తి అధ్యక్షత వహించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం విజయానికి దళితులు పట్టం కట్టారని అన్నారు. గత ఎన్నికల్లో వైసీపీకి అనుకూలంగా ఉన్నదళితులు పితాని సత్యనారాయణకు సానుకూలంగా మారారని బీర నరసింహమూర్తి తెలిపారు. మూడవ బలమైన సామాజిక వర్గంగా నియోజకవర్గంలో ఉన్న ఎస్సీలు మార్పు కనిపించిందని చిర్రా బాలాజీ గుర్తు చేశారు. అనంతరందళితనాయకులుపితాని సత్య నారాయణ శాలువాతో పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం మండలాల వారీగా దళితులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నక్క వేదవ్యాసశాస్త్రి,శర్మ,కనపాల వెంకటేశ్వర రావు,పొలమూరిరాజేష్, ఆకుమరి ్తమోహన్రావు, వెన్నపు వెంకటేశ్వరరావు, వర్ధనకు శ్రీను, తానేటి మదన్, సిద్ధాంతం సర్పంచ్ చింతపల్లి గన్ని రాజు, చింతపల్లి జేమ్స్, సన్న మంద్ర సుధాకర్, నందమూరి సత్యనారాయణ, గంటా శ్రీను, పీతల బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

తల్లి మందలించిందని కుమారుడు ఆత్మహత్య

పెదవేగి,మేజర్ న్యూస్ : మద్యానికి బానిసై, సమయానికి ఇంటికి రాకుండా తిరుగుతున్న కుమారుడ్ని ఇలా చేస్తే ఎలా,నీ జీవితం ఏమవుతుంది. ఇకనైనా మద్యాన్ని వదిలి, పనులు చేసుకో అని తల్లి మందలించడంతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పెదవేగి ఎస్ఐఐ వి.రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. పెదవేగికి చెందిన బోట్ల రామారావు న్యాయంపల్లిలోని బింగో ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. నిత్యం మద్యం సేవిస్తూ వేళకు ఇంటికి రాకుండా తిరుగుతున్నాడు. ఆదివారంకూడా ఇదే విధంగా మద్యం తాగి, రాత్రి పదకొండుగంటలు దాటిన తరువాత ఇంటికి వచ్చాడు. దీంతో అతని తల్లి వెంకటేశ్వరమ్మ కుమారుడ్ని మందలించింది.

మీనాన్న చనిపోయాడు. నీవు మద్యానికి బానిసై ఇలా తిరుగుతున్నావు.– ఇలా అయితే కుటుంబం పరిస్థితి ఏమిటీ, ఇకనైనా మద్యాన్ని వదిలి. సక్రమంగా ఇంటిపట్టున ఉండు.. అం టూ తల్లి వెంకటేశ్వరమ్మ మందలించింది. దీంతో మనస్థాపానికి గురైన బోట్ల రామారావు ఆదివారంరాత్రి ఇంటినుంచి వెళ్ళి పోయాడు. సోమవారం ఉదయం పామాయిల్ ప్యాచారీ సమీపంలో పొలంలో చెట్టుకు వేలాడుతూ కుకనిపించాడు. స్థానికులు పరిశీలించగా రామారావు(20) అప్పటికే చనిపోయినట్లు గుర్తించారు. దీనిపై మృతుని తల్లి వెంకటేశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసునమోదు చేశామనీ, మృతదేహానికి పంచనామా నిర్వహించి, శవపరీక్షకు ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలిం చామని ఎస్ఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

సాంప్రదాయాలను కాపాడుకోవాలి ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయిగూడెం,మేజర్న్యూస్ : వంశీయుల సాంప్రదాయంగా వస్తున్న ఆచారాలను ఎప్పటికీ మర్చిపోకూడదని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మండలంలోని మెరకగూడెం గ్రామంలో సోడెం ,రవ్వ వంశీయుల ఇలవే ల్పుల జాతర ఉత్సవ వేడుకలను సోమ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుని గ్రామస్తులు సాంప్రదాయ డప్పులతో ఘనంగా స్వాగతించారు. ఎమ్మెల్యే పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ గ్రామస్తులతో పాటు గిరిజన నృత్యంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి పాదం నాగకృష్ణ, సోదె ముక్కయ్య,కొయ్యల గూడెం పట్టణ అధ్యక్షులు మాదేపల్లి శ్రీను, జనసేన సీనియర్ నాయకులు చోడెం రాజు (మాస్టర్) పూనెం రాజా,సోడెం సుధాకర్, రామకృష్ణ, సూర్య తేజ,నవీన్ గ్రామస్తులు,ప్రజలు పాల్గొన్నారు.

మెగా స్టార్ ను కలిసిన జనసేన నేత చాగంటి

నర్సాపురం,మేజర్న్యూస్ : మెగాస్టార్ చిరంజీవిని హైదరాబా దులోని ఆయన నివాసంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళి కృష్ణ మర్యాద పూర్వగా కలిశారు. సార్వత్రిక ఎన్నికలు ముగిసి జనసేన పార్టీ పోటీ చేసిన అన్ని స్థానాల్లో గణ విజయం సాధించిన అనంతరం చిరంజీవిని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. జనసేన అభ్యర్థుల గెలుపు కోసం మురళి కృష్ణ విశేషమైన కృషి చేసిన విషయం తెలిసిందే. కాగా చిరంజీవితో ఈ ఆనంద విషయాన్ని పంచుకుని ఆయన ఆశీస్సులు తీసుకునేందుకు మురళీకృష్ణ ఆయన నివాసానికి వెళ్లారు.

ఎమ్మెల్యే రోషన్ కుమార్‌తో చింతలపూడి నేతల భేటీ

చింతలపూడి,మేజర్న్యూస్ : ఎమ్మెల్యే రోషన్ కుమార్ని సోమవారం ఏలూరులోని వారిగృహంనందుటిడిపినాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. చింతలపూడి నియోజకవర్గ మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి,మండలపార్టీఅధ్యక్షులుమాటూరి వెంకట రామయ్య, ప్రగడవరం మాజీ ఎంపీటీసీ కనమత రెడ్డి రాజారెడ్డి తదితర నాయకులు కలుసుకొని నియోజకవర్గంలోని సమస్యలు చర్చించారు.

CHANGE OF NAME

I, MOHAMMAD GOWSIA KHATOON, W/o. Mohammad younus, Resident of D. No. 7E-3-4/5, Katthepu veedhi, Rajak street, Eluru,Eluru Mandal& District, A.P. I have changed my name from MOHAMMAD GOUSIA KHATOON (Old name) To **MOHAMMAD GOWSIA KHATOON W/O. Mohammad younus** (New name). Henceforth I am being called as **MOHAMMAD GOWISA KHATOON** (New Name) for all purposes .

CHANGE OF NAME

I, MOHAMMAD GOWSIA KHATOON, W/o. Mohammad younus, Resident of D. No. 7E-3-4/5, Katthepu veedhi, Rajak street, Eluru, Eluru Mandal & District, A.P. I have changed my husband name from MOHAMAMAD YOUNIS(Old name) To **MOHAMMAD YOUNUS H/O. Mohamamad Gowsia Khatoon** (New name). Henceforth I am being called as **MOHAMMAD YOUNUS**(New Name) for all purposes.

అన్నసమారాధన నిర్వహించిన కాపు సంక్షేమ సేవా సంఘం

ఏలూరు,మేజర్ న్యూస్: ఎన్డిఎ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా కాపుసంక్షేమ సేవాసంఘం అధ్వర్యంలో తూర్పువీధి వినాయకుని గుడిలో విశేష పూజలు నిర్వహించి అన్నసమారాధన కార్యక్రమం జరిపారు.తొలుత దండిపాటి జగన్మోహన రావు గృహం లో లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. ఈ కార్యమంలో కాపుసంక్షేమ సేవాసంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పులి శ్రీరాములు,ప్రముఖ సివిల్ ఇంజనీరు మోటేపల్లి చంద్రశేఖర్,ఎఎంసి మాజీ చైర్మన్ పూజారి నిరంజన్,పెట్రోలుబంకు అధినేత గునిశెట్టి రాజేష్,,కాపుసంక్షేమ సంఘ నాయకులు విఠాల శేషగిరి,కురెళ్ళ భాస్కర్,వీరంరెడ్డి రమేశ్, గొడవర్తి నవీన్ కుమార్,గుద్దటి రమేష్, పట్టపు పవన్ కుమార్,కాకర్ల శ్రీనివాస్, తూతా హరినాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల అధిక ఫీజులను అరికట్టాలి

- వినియోగదారుల ఫోరమ్ డిమాండ్

భీమడోలు,మేజర్న్యూస్ : ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ జిల్లా చైర్మన్ లింగంపల్లి మణికంఠ డిమాండ్ చేశారు. భీమడోలు మండలం పూళ్ల కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మణికంఠ మాట్లాడారు. జిల్లాలో ఉన్న పలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లితండ్రులను దోపిడీ చేస్తున్నాయన్నారు. ప్రతి సంవత్సరం ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటూ పోతున్నారని, తక్షణం విద్యాశాఖ అధికారులు స్పందించి ఫీజుల నియంత్రణపై తగుచర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వినియోగదారుల ఫోరమ్ జిల్లా కోఆర్డినేటర్ కాసాని రామకృష్ణ,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఉప్పు గంగాధర్‌రావు, బి.తులసీరామ్ పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులు బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలి

- మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు

ఏలూరు,మేజర్ న్యూస్: ప్రభుత్వ పాలన మారినప్పటికీ సచివాలయ ఉద్యోగులు వారి బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం పాత కౌన్సిల్ హాల్లో సోమవారం మధ్యాహ్నం జరిగిన వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీల రివ్యూ సమావేశానికి మేయర్ నూర్జహాన్ పెదబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వార్డు సచివాలయ వ్యవస్థలో అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీల బాధ్యత ఎంతో కీలకమైనది అన్నారు. అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు సచివాలయం అన్ని విభాగాల సెక్రెటరీలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు మేలైన సేవలను సక్రమంగా అందించే విధంగా బాధ్యత తీసుకోవాలన్నారు. సమయానికి విధులకు హాజరవ్వడం. సచివాలయకార్యాలయాన్ని, పరిసరాలను శుభ్రంగ ఉంచుకోవాలన్నారు. ప్రతిరోజు చేస్తున్న పనిని రిజిస్టర్ మైంటైన్ చేయడం. కమిషనర్ పై అధికారులు అడిగిన వెంటనే సమాచారాన్ని తక్షణమే అందించే విధంగా ఉండాలన్నారు. అధికారులు అప్పగించిన పనులు సమయానికి పూర్తి చేయాలన్నారు. సచివాలయ సెక్రటరీలు పాత లబ్ధిదారులకు అవసరమైన సమాచారాన్ని అందించడం,అర్హులైన కొత్త లబ్ధిదారులకు ఆన్లైన్ సేవలను అందిస్తూ వారితో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. ప్రతిరోజు కచ్చితంగా గంటకు పైగా ఫీల్డ్ వర్క్ చేయాలని అడ్మినిస్ట్రేటివ్ సెక్రెటరీలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంక్రాంతివెంకటకృష్ణ,కో-ఆప్షన్‌సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, అదనపు కమీషనర్ జి.చంద్రయ్య,డిప్యూటీ కమిషనర్ శ్రీమతి ఎన్.రాధా, సెక్రటరీ దివ్య కుమారి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో 79 సచివాలయాల అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

వైభవంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

కలిదిండి, మేజర్ న్యూస్: హిందూపురం శాసనసభ్యులు నట సింహం నందమూరి బాలకృష్ణ 64వ జన్మదిన వేడుకలు కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంద్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు సేవ చేస్తూ మరో పక్క తన నటనతో సినీ ప్రేక్షకుల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించారని అన్నారు. బసవతారకం క్యాన్సర్ హాస్పటల్ చైర్మన్ గా వేలాదిమంది నిరుపేద రోగులకు అధునాతమైన చికిత్స అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమణి పాండురంగారావు, తిరుమల శెట్టి వెంకటేశ్వరరావు,కోపనాతి వెంకటేశ్వరరావు, తిరుమణి చిన్నికృష్ణ, తిరుమల శెట్టి ఈశ్వర పరశు రాముడు, మోకా శంకర్రావు, కోపనాతి వీర్ల వెంకయ్య, తిరుమల శెట్టి నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం బకాయి సొమ్ములు వెంటనే చెల్లించాలి

- కలెక్టరేట్ ఎదుట రైతులు,కౌలు రైతులు ధర్నా

ఏలూరు,మేజర్ న్యూస్: ధాన్యం బకాయి సొమ్ములు వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం,ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సోమవారం ఏలూరు కలెక్టరేట్ ముందు రైతులు,కౌలు రైతులు ధర్నా నిర్వహించారు. ధాన్యం సొమ్ములివ్వకపోతే సార్వా సాగు చేయలేమంటూ రైతులు కలెక్టరేట్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రబీ ధాన్యం రైతులు, కౌలు రైతులు అమ్మి 40 రోజులు దాటిపోతున్నా ధాన్యం సొమ్ములు చెల్లించకపోవడం అన్యాయమని విమర్శించారు. ఎన్నికల ముందు మాత్రం రెండు,మూడు రోజులకే చెల్లించి ఎన్నికల అనంతరం పౌర సరఫరాల శాఖ చేతులెత్తేయడంతో అన్నదాతలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బైరెడ్డి లక్ష్మణరావు, చిన్ని పోతురాజు,వెలగలేటి మోహనరావు,లావేటి సోంబాబు,కానూరి రాజు, అన్నంరెడ్డి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గంగానమ్మ అమ్మవారికి ఎమ్మెల్యే బడేటి చంటి పూజలు

ఏలూరు,మేజర్న్యూస్: స్థానిక35,40 డివిజన్లలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ గంగానమ్మ అమ్మవారి ఆలయ 1వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి).

ఈ కార్యక్రమంలో ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు,కార్పొరేటర్భీమవరపుహేమ సురేష్,తెలుగు దేశం పార్టీ నాయకులు గుండాలదుర్గారావు,బొరోతూ బాలాజీ,లొట్టి రమేష్,వివిధ హోదాలల్లో ఉన్న తెలుగుదేశం-జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే చంటి

ఏలూరు,మేజర్న్యూస్: హిందూపురం శాసన సభ్యులు, నట సింహం నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా స్థానిక శనివారపు పేట 24వ డివిజన్, అమరావతి సర్కిల్ నందు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి అనంతరం స్థానిక 25వ డివిజన్, శ్రీరామ్ నగర్ 7వ రోడ్డు నందు జరిగిన ఆత్మీయ సమావేశంలో ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గూడవల్లి శ్రీనివాస్,డివిజన్ ఇన్చార్జులు కడియాల విజయలక్ష్మి,చేకూరి గణేష్,మట్టా రంజిత్,తెలుగుదేశం పార్టీ నాయకులు లంకపల్లి మాణిక్యాలరావు ,సోమిశెట్టి రాము,వేమూరి శ్రీధర్,కడిమి రమేష్,శ్రీ శ్రీ సంస్థల అధినేత ఎంవీవీఎస్ శర్మ, కంభంపాటి మురళి,కనకమెడల సురేష్ వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వై యన్ కళాశాలలో బోధన,పరిశోధన పై వర్క్‌షాపు

నర్సాపురం,మేజర్న్యూస్ : స్థానిక శ్రీ వై.ఎన్.కళాశాలలో కళాశాల,ఐ.క్యూ.ఏ.సి. సంయుక్తంగా బోధన,పరిశోధన పద్ధతి అనే అంశముపై రెండు రోజులు వర్క్ షాపును సోమవారం ప్రారంభించారు. ఈ వర్క్ షాపునకు మొదటి విభాగంలో ముఖ్య అతిథిగా రిటైర్డ్ సీనియర్ స్పెషల్ అసిస్టెంట్ ఎస్.బి.ఐ. ఉద్యోగి ఈనాడు పత్రికా సంపాదకీయులు అయిన డా.యర్రాప్రగడ రామ కృష్ణ విచ్చేసి, 'ఆధునిక యుగంలో ఉపాధ్యాయుల పాత్ర, బాధ్యత అనే అంశముపై అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడారు. పూర్వం చదువులకు ఇప్పటి చదువులకు చాలా వ్యత్యాసం ఉందని, అప్పుడు విధ్యార్థులు ఉపాధ్యాయులను చూసి భయపడేవారని, వారికి గౌరవాన్నిచ్చి, వారి చదువులను చదివే వారని, నేటి విధ్యార్థులకు, గురువంటే భయము, భక్తి కొరవడినవని,అంతా తమకే తెలుసు',అనే భావనతో ఉన్నారని అన్నారు. రెండవ విభాగంలో రిసోర్స్ పర్సన్ గా కళాశాల వైస్ ప్రెసిడెంట్ పొన్నపల్లి శ్రీ రామారావు 'మానవ విలువలు, వృత్తి పరమైన నీతులు' అనే అంశముపై మాట్లాడుతూ, నిజాయితీ, న్యాయబద్ధత, గౌరవం, బాధ్యత, సంరక్షణ, పౌరసత్వం అనే ప్రధాన విలువలు ఏ మానవ సమాజానికైనా ప్రధానమైనవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.ఎస్.వి.ఎస్. సాయిబాబా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా.చినమిల్లి సత్యానారాయణ రావు, జి.బి. మెంబర్ రెడ్డప్ప ధవేజీ, రిటైర్డ్ సైంటిస్ట్ కళాశాల రీసెర్చ్ ఎడ్వైజర్ ఆర్.వి.సుబ్బారావు, పి.జి.సెంటర్ డైరెక్టర్ డా.నిమ్మల చింతారావు, అసిస్టెంట్ డైరెక్టర్ డా. రంగినీడి పార్థసారధి, కళాశాల డీన్ డా.గంధం శ్రీ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం, సహస్రావధాని కడిమెళ్ళ వర ప్రసాద్,హెచ్.ఆర్.డి.సెంటర్ డైరెక్టర్ డా.చినమిల్లి శ్రీనివాసు, ఆర్గానిక్ కెమిస్ట్రీ హెడ్ పి సుబ్రహ్మణ్యం, ఐ.క్యూ.ఎ.సి. కో ఆర్డినేటర్ డా.ఎం.మాణిక్యం, వృక్ష శాస్త్ర విభాగ అధిపతి డా.కె.భావ నారాయణ అధ్యాపకులు పాల్గొన్నారు.

పాత పద్ధతిలోనే భూములు రిజిస్ట్రేషన్ చేయాలి

కామవరపు కోట,మేజర్న్యూస్: పాత పద్ధతిలోనే భూములు రిజిస్ట్రేషన్ చేయాలని కోరుతూ మండల ప్రైవేటు దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షులు నల్లమిల్లి రవికుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు గంటా సత్యం బాబుకు వినతిపత్రం అందజేశారు. సోమవారం స్థానిక రిజిస్టర్ కార్యాలయం వద్ద ప్రైవేటు దస్తావేజు లేఖరులు అందరూ కలసి సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని టిడిపి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా లేఖరుల సంఘం అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రైమ్ 2.0 జీవో వలన ప్రజలు, దస్తావేజు లేఖరులు నష్టపోతారని తెలిపారు. రాజ్యాంగపరంగా వచ్చిన రిజిస్ట్రేషన్ హక్కును గత వైసిపి ప్రభుత్వం మంటగలిగే ప్రయత్నం చేసిందని అందుకే ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ప్రైమ్ 2.0 జీవో వలన ప్రతి ఒక్కరూ రిజిస్టర్ కార్యాలయంకు రావాల్సి ఉన్నదని, వృద్ధులు దివ్యాంగులు ప్రమాదాలలో గాయపడిన వారు కార్యాలయానికి రావడానికి ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా వినతిపత్రం అందుకున్న టిడిపి నాయకులు గంటా సత్యంబాబు మాట్లాడుతూ దస్తావేజు లేఖరుల సమస్యను ఎమ్మెల్యే ఎంపీ దృష్టికి తీసుకువెళ్లి తద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు దస్తావేజు లేఖరులు పజ్జురి రాము, పెరవలి రాజేంద్రప్రసాద్, రామకృష్ణ, రాజాజీ, దాసరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న టిడిపి నాయకులు

- శ్రీరాట్నాలమ్మకు 1008 కొబ్బరికాయలు కొట్టి చెల్లింపు

పెదవేగి,మేజర్ న్యూస్ : ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించు తల్లి, నీకు 1008 కొబ్బరి కాయలు కొడతామని టీడీపీ నాయకులు మొక్కుకున్న మాట ప్రకారం శ్రీరాట్నాలమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడి చెల్లించుకున్నారు. పెదవేగి మండలం బాపిరాజుగూడేనికి చెందిన టీడీపీ నాయకులు ఎన్నికలకు ముందు శ్రీరాట్నాలమ్మవారిని దర్శించుకుని ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్, ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్కుమార్లను గెలిపించు తల్లీ. కొబ్బరికాయల మొక్కు చెల్లిస్తామని వేడుకున్నారు. కాగా ఎమ్మెల్యేగా చింతమనేని ప్రభాకర్, ఎంపీగా పుట్టా మహేష్కుమార్ భారీ ఆధిక్యంతో గెలవడంతో శ్రీరాట్నాలమ్మవారిని దర్శించుకుని 1008 కొబ్బరికాయలను కొట్టి,అమ్మవారి మొక్కును చెల్లించారు. టీడీపీ పెదవేగి మండల అధ్యక్షుడు బొప్పన సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముక్కామల శివసత్యనారాయణ, గ్రామ సర్పంచ్ జోగి పెదపెంటయ్య, తలకొండ జమలయ్య, చలమాల ఏడుకొండలు, నరదల చినపిచ్చియ్య, జోగి పుల్లారావు, యాళ్ళ పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కర్రసాము వేసవి శిక్షణ శిబిరం

ఏలూరు,మేజర్ న్యూస్: కర్రసాము ఉచిత వేసవి శిక్షణ శిబిరం జయప్రదంగా సాగడానికి సహకరించిన వారందరికీ విజిఎంవిఆర్ కృష్ణారావు, ఆలపాటి నాగేశ్వరరావు, పీఎస్ లక్ష్మి గుడిపాటి నరసింహారావు ధన్యవాదాలు తెలియజేశారు.

స్థానిక ఏఆర్డీజీకె హై స్కూల్ నందు మే 20వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఏవిఆర్ విజ్ఞాన కేంద్రం, హేలాపురి బాలోత్సవం, హేలాపురి చిల్డ్రన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన కర్ర సాము వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం సోమవారం జరిగింది. సభకు శిక్షణ శిబిరం కోఆర్డినేటర్ కే శ్రీనివాసరావు స్వాగతం పలికారు. ఏవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు అధ్యక్షత వహించారు. ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఏలూరు అధ్యక్షురాలు పీఎస్ లక్ష్మి మాట్లాడుతూ కర్ర సాము నేర్చుకోవడం ద్వారా మానసిక శారీరక ఆరోగ్యం పెరుగుతుందని అన్నారు. హేలాపురి బాలోత్సవం అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి విజి ఎంవిఆర్ కృష్ణారావు,కర్ర సాము శిక్షకులు జోగా చంద్రశేఖర్,జోగా మోహన్ రావు,ఎన్.గంగాభవాని మల్లేశ్వరి, కె శర్వాణి మాట్లాడారు. సభకు ముందుగా 20 రోజుల నుండి కర్ర స్వామి శిక్షణ పొందిన వారు తాము నేర్చుకున్న విన్యాసాలను చేసి చూపించారు. సభలో శిక్షకులకు ఎన్అర్ విలు క్లబ్ నిర్వాహకులు తరపున అభినందనలు తెలుపుతూ సన్మానించడం జరిగింది. శిక్షణ పొందిన 30 మందికి శిక్షణ శిబిరం సర్టిఫికెట్లను మెడల్స్ బహుకరించారు.

ఘనంగా మాజీ మంత్రి వట్టి వసంత్ కుమార్ జయంతి

భీమడోలు,మేజర్ న్యూస్ : మంత్రిగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి, శాసనసభ్యులుగా ఉంగుటూరు నియోజకవర్గం అభ్యున్నతికి కృషిచేసిన మాజీమంత్రి వట్టి వసంత కుమార్ అభినందనీయులని, పలువురికి స్ఫూర్తి ప్రధాత,ఆయన ఆశయాలు రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆయన జయంతి పురస్కరించుకొని జన సేన పార్టీ నాయకులు, వట్టి వసంత కుమార్ అభిమానులు భీమడోలు మండలంలో సోమవారం పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. దీనిలో భాగంగా భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు ,పాలు ,పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య పర్యవేక్షకులు డాక్టర్ ఎన్ .సునీత, మత్తువైద్య నిపుణులు డాక్టర్ .అశ్విని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలు,అందు బాటులో ఉన్న వసతుల గురించి వారికి వివరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వైద్యశాల ఆవరణలో మొక్కలను నాటారు. 2008వ సంవత్సరంలో శాసన సభ్యులుగా వట్టి వసంత్ కుమార్ నియోజకవర్గ అభివృద్ధి నిధులతో భీమడోలు సంతపేటలో నిర్మించిన గోదావరి జలాలను అందించే నీటి ట్యాంకుకు ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అది మరమ్మత్తులు కారణంగా నిరుపయోగంగా ఉంది. ఆయన జయంతి పురస్కరించుకొని జనసేన పార్టీ నాయకులు, వట్టి వసంత కుమార్ అభిమానులు సదరు ట్యాంకుకు మరమ్మతు చేసి సోమవారం నుంచి వినియోగంలోకి తెచ్చారు.

ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో వర్ధినీడి వెంకటేశ్వరరావు (సత్య సాయి), తమ్మన రామకృష్ణ , కె.లక్ష్మణ్ పాల్గొన్నారు.

కేంద్ర మంత్రులు వర్మ,రామ్మోహన్‌కు శుభాకాంక్షలు

నర్సాపురం,మేజర్న్యూస్ : బిజెపి పార్టీలోకార్యకర్తగా ,నాయకుడిగా, రాష్ట్ర కార్యదర్శిగా అంచెలంచెలుగా ఎదిగి కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న నరసాపురం పార్లమెంట్ సభ్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సమస్యలపై పోరాటం చేసి బిజెపి పార్టీలో అంకితభావంతో పనిచేసిన వర్మకు బిజెపి అధిష్టానం గుర్తింపు ఇచ్చిందన్నారు. తెలుగుదేశం పార్టీ నుండి అతి చిన్న వయసులో మంత్రి పదవి చేపట్టిన కింజారపు రామ్మోహన్ నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నుండి ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా, మంత్రులుగా ఎంపికైన అందరికీ నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. నర్సాపురం అసెంబ్లీ నుండి 50 వేల మెజార్టీతో గెలుపొందిన బొమ్మిడి నాయకర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నియోజకవర్గంలో నియంత పాలనకు ప్రజలు చరమగీతం పాడి ఉమ్మడి అభ్యర్థిని అత్యధికఓట్ల మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు రామ్మోహన్ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీ మద్ది ఆంజనేయ స్వామి దేవస్థానము హుండి లెక్కింపు

గురవాయిగూడెం,మేజర్న్యూస్: జంగారెడ్డిగూడెం మండలం గురవాయి గూడెం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ మద్దిఆంజనేయ స్వామి వారి దేవస్థానము నందు హుండి లెక్కింపు జరిగింది. ఆలయ ధర్మకర్తలు ఆద్వర్యంలో, తాడేపల్లిగూడెం తనిఖీదారి ఏ.సుజన్ కుమార్ వారి పర్య వేక్షణలో కే.వీ.బీ. బ్యాంక్ సిబ్బంది సమక్షమున హుండీలను లెక్కించారు. 86 రోజులకు గాను దేవస్థానము హుండీల ద్వారా రూ.48,24,430 లు,చిల్లర నాణెముల రూపములో రూ.2,56,096లు, అన్నదానం హుండీ ద్వారా రూ.1,80,460లు,చిల్లర నాణెముల రూపములో రూ.2,299 లు వెరసి మొత్తం ఆదాయం రూ.52,63,285 లు,బంగారు వస్తువులు 21 గ్రాములు, వెండి వస్తువులు 2 కేజీల 495 గ్రాములు వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలియజేశారు.